అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి

హయత్‌నగర్, జూలై 12 : జీహెచ్ ఎంసీ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలిని ఆమె కార్యాలయంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ హయత్‌నగర్ డివిజన్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందజేశానని పేర్కొన్నారు.

లాజిస్టిక్ విభాగంలో ఏజెంట్ల నియామకాలు

మన్సూరాబాద్, జూలై 12: టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం ఆధ్వర్యంలో ఏజెంట్ల నియామకాలు చేపడుతున్నట్లు ఆర్టీసీ కార్గో ఏజెంట్ డెవలప్‌మెంట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫీజు రూ. 10 వేలు చెల్లించి టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ ఏజెంట్ కావచ్చని తెలిపారు. హయత్‌నగర్, చార్మినార్ డివిజన్లలో ఉన్న వివిధ డిపో పరిధిలోని ఎల్బీనగర్, బీఎన్‌రెడ్డి, సాగర్ రింగ్ రోడ్డు, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, ఆలీ కేఫ్, కర్మన్‌ఘాట్, సంతోష్‌నగర్, ఇబ్రహీంపట్నం, మిథాని, చాంద్రాయణ్ గుట్ట ప్రాంతాల్లో ఏజెంట్ల కోసం నియామకాలు జరగనున్నట్లు తెలిపారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే వివిధ పీజీ డిప్లొమా కోర్సుల పరీక్షలను ఈ నెల 25 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జూలై 12 : పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు అడవులు అంతరించి పోవడం వల్ల వర్షాలు సకాలంలో కురియడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. రోడ్లకిరువైపులా, ఖాళీ ప్రదేశాలతో పాటు, బాధ్యతగా మొక్కలను నాటాలని సూచించారు. మొక్కలు నాటడం ఒక చాలెంజ్‌గా తీసుకోవాలని కోరారు. మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ గ్రామ గ్రామాన వన నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను నాటడానికి ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. దీంతో కొంత ఫలితం వస్తుందని అన్నారు. ఎక్కడ చూసిన పచ్చదనం కన్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, ఎంపీహెచ్ఓ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్, ఉమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రవస్త్రఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి ధశరథ ముదిరాజ్, అంజయ్యగౌడ్, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్,మేఘనాథ్ రెడ్డి,నేగౌని దామోదర్‌గౌడ్,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, సురుసాని కొండల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బర్కం వెంకటేశ్, మాజీ డైరెక్టరు సామ ప్రకాశ్‌రెడ్డి, పొట్టి ఆనంద్,మాజీ సర్పంచ్‌లు గోవర్ధన్, గోపాల్ రెడ్డి, రాయిచెట్టు యాదయ్య, మాధవచారి, గొర్రెంకల రామక్రిష్ణ ముదిరాజ్,లక్ష్మణాచారి, సామయ్య, నరేందర్,లెక్చరర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూలై 12: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇంటికి రెండు మొక్కలు నాటాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి సిరిహిల్స్‌కాలనీలోని పార్కు స్థలం చుట్టూ నూతనంగా నిర్మించిన ప్రహరీ అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి పార్కు స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నందికొండ రవీంద్రరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, వెంకటేశ్‌గౌడ్, బాల్‌రెడ్డి, శంకర్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి, మురళి, సర్వేశ్వర్ చారి, ఉప్పు ప్రసాద్, నాయకులు కడారి యాదగిరియాదవ్, పారంద సాయి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జంగయ్య

కందుకూరు, జూలై 12 : ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. శుక్రవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మండల పరిధిలోని రాచులూరు గ్రామంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ పింఛన్లను రూ. 4వేల నుంచి రూ. 6 వేలకు పెంచాలని అదే విధంగా వృద్ధుల పింఛన్లను రూ. 2వేల నుంచి రూ. 4 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి 7నెలలు గడస్తున్న నెరవేర్చలేదన్నారు. తమకు ఉచిత ప్రయాణం కల్పించాలని, స్థానిక సంస్థల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లను కల్పించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో 5శాతం వికలాంగులకు కేటాయించాలని పలు సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆమెను కోరారు. జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి,వరికుప్పల గోవర్ధన్, సామయ్య, దేవీలాల్ పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జూలై 12: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి మమతానగర్ కాలనీకి చెందిన వంశీకృష్ణ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేరారు. చికిత్స ఖర్చును భరించలేని కుటుంబసభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయనిధి ద్వారా రూ. 2 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బాధిత కుటుంబానికి ఎల్వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని తెలిపారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటున్న అర్హులైన పేద ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గుత్తా లక్ష్మారెడ్డి, చీర శ్రీనివాస్, శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పరిశీలన

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 12 : డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను జలమండలి మేనేజర్ వాహినితో కలిసి హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులు చేపట్టాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఆయన వెంటా కాలనీ అధ్యక్షుడు లింగం శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

సమష్టి పోరాటంతోనే తెలంగాణ

మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరామ్

ఆర్కేపురం, జూలై 12 : తెలంగాణ ప్రజల సమష్టి పోరాటంతోనే తెలంగాణ వచ్చిందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. శుక్రవారం కొత్తపేట లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ కాచం సత్యనారాయణగుప్త ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదండరాం హాజరై మాట్లాడారు. ప్రజలు తమకు తాముగా స్వచ్ఛందంగా ఉద్యమంతో పాటు బలిదానాలు చేసి తమ ఆకాంక్షలను అప్పుడున్న ప్రభుత్వాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడా ఒక రాష్ట్రం కోసం ఇలాంటి ఉద్యమం జరిగిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజల స్వీయ రాజకీయ అస్తిత్వం కోసమే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో విమలక్క, పల్లె వినయ్‌కుమార్, రంగారెడ్డి, బీరెల్లి వెంకట్‌రెడ్డి, కొత్తర విగుప్త, ఉప్పల శ్రావణ్, శ్యామ్‌సుందర్‌గౌడ్, ఖలీల్, కాచం సుష్మ పాల్గొన్నారు.

మంజూరైన నిధులు విడుదల చేయాలి

జోనల్ కమిషనర్ హేమంత్‌తో మాట్లాడుతున్న మహేందర్, బాలకిషన్

ఆర్కేపురం, జూలై 12 : సరూర్‌నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు గతంలో మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని మహేందర్‌యాదవ్, బేర బాలకిషన్, బోయిని శంకర్‌యాదవ్, నల్లంకి ధన్‌రాజ్‌గౌడ్ శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో గుంతలమంగా మారిన రోడ్ల మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భగత్‌సింగ్‌నగర్, శంకర్‌నగర్, హుడా కాలనీలో కమ్యూనిటీ హాల్, మహిళా భవన్‌లకు గతంలో నిధులు మంజూరయ్యాయని వెంటనే పనులను ప్రారంభించాలని తెలిపారు. దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భగత్‌సింగ్‌నగర్‌ను ఆనుకొని వాసవి ప్రాజెక్టు వారు నిర్మిస్తున్న 40 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మాణం వల్ల వచ్చే మురుగునీరు, వర్షం నీటి వల్ల మొత్తం భగత్‌సింగ్‌నగర్ మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. అరుణమ్మ, సంగీత, ఇమ్రాన్ అలీ, యాదయ్యయాదవ్, నర్సింగ్ ఉన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి

ఎంఈవోకు వినతిప్రం అందజేస్తున్న సీఐటీయూ కార్యదర్శి బాల్‌రాజ్

కందుకూరు, జూలై 12 : రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తుందని మండల సీఐటీయూ కార్యదర్శి బుట్టి బాల్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 15వ తేదీ నుంచి మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల నుంచి బిల్లులను చెల్లిచడం లేదని పలుమార్లు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లిన ప్రయోజనం లేదని తెలిపారు. పెరిగిన కూరగాయల ధరలకు అనుగుణంగా కూరగాయలకు రేట్లు పెంచడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న కార్మికుల సమస్యలను తీర్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రభావతి పాల్గొన్నారు.

ప్రశాంతంగా టీజీ సీపీజీఈటీ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 12: రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల పరిధిలో అన్ని పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీజీ సీపీజీఈటీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6న ప్రారంభమైన ఈ పరీక్షలు ఈ నెల 16 వరకు జరుగనున్నట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. హాజరు శాతం 89.84గా నమోదైందని పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బడంగ్‌పేట, జూలై12: తుక్కుగూడ మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులపై మున్సిపల్ చైర్మన్ కాటేకర మధుమోహన్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని వ్యాధులకు బస్తీ దవాఖానలో చికిత్స చేయడం జరుగుతుందన్నారు. డెంగీ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్‌లో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. రెండు నుంచి పదిహేను సంవత్సరాల పిల్లలకు మెదడు వాపు వ్యాధి వస్తుందన్నారు. పిల్లలకు తప్పని సరిగా టీకా వేయించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్, కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రామ్, మెనేజర్ పర్వతాలు, మల్లేశ్, జంగయ్య, వైద్యులు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఎల్బీనగర్, జూలై 12: దోమల నివారణ, దోమలతో వ్యాపించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మోహన్‌నగర్‌లోని జీనియస్ గ్రామర్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దోమలను నివారించే పక్రియలను వివరించారు.

హత్య కేసులో జీవిత ఖైదు

సిటీబ్యూరో,జూలై12(నమస్తే తెలంగాణ): వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వివాహితను నగలు, డబ్బు కోసం హత్య చేసిన కేసులో నిందితులకు ఎల్‌బీనగర్ కోర్టు జీవిత ఖైదు విధించింది. నిందితులైన తమిళనాడుకు చెందిన వెల్ల స్వామినాయుడు, ముత్తు రాములకు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది.

మద్యం తాగొద్దనందుకు భవనం పైకి ఎక్కి హల్‌చల్

రమేశ్‌కు నచ్చజెప్పి భవనంపై నుంచి దింపి తీసుకు వెళ్తున్న చైతన్యపురి పోలీసులు

ఎల్బీనగర్, జూలై 12: మద్యం తాగొద్దనందుకు ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఉదయాన్నే ఓ నూతన నిర్మాణ భవనంపైకి చేరుకుని దూకేస్తానంటూ హల్‌చల్ చేశాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం... సైదాబాద్ ఏ5 ఫంక్షన్ హాల్ ఎదురుగా నివసించే సెంట్రి వర్కర్ తాళ్లపల్లి రమేశ్ గౌడ్ శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో చైతన్యపురి పోలీస్‌స్టేషన్ ఫరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలోని ఓ నిర్మాణంలో ఉన్న భవనం మూడో అంతస్తుపైన ఉన్న ట్యాంక్ పైకి ఎక్కి తాను దూకేస్తానంటూ హల్‌చల్ చేశాడు. తన భార్య, కొడుకు తనను తాగొద్దంటూ తిట్టారని, అందుకే తాను ఆత్మహత్య చేసుకునేందుకు ఈ భవనం ఎక్కానని పేర్కొన్నాడు. ఈ విషయాన్ని స్థానికులు 100 డయల్ ద్వారా సమాచారం ఇవ్వడంతో చైతన్యపురి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రమేశ్ గౌడ్‌తో మాట్లాడుతూ నచ్చజెప్పి భవనంపై నుంచి దించి ప్రాణాలు కాపాడారు. రమేశ్ గౌడ్‌కు కౌన్సెలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

లక్ష్యం ఎంచుకొని ముందుకు సాగాలి

విద్యార్థులకు బహుమతులను అందజేసిన పాఠశాల జడ్ఈఓ అంకమ్మరావు

మన్సూరాబాద్, జూలై 12: ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధనలు చేస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందజేస్తున్నట్లు భాష్యం పాఠశాల జడ్ఈఓ అంకమ్మరావు తెలిపారు. వనస్థలిపురం భాష్యం పాఠశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ చింతలకుంటలోని ప్రలవిగార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. భాష్యం పాఠశాలల జడ్ఈఓ అంకమ్మరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఆటల పోటీలు, వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

రోడ్డు పనులను పరిశీలిస్తున్న డివిజన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌రెడ్డి

చంపాపేట, జూలై 12: చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చొరవతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి సీసీ రోడు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు గుంతలమయంగా మారి కాలనీ వాసులు కొన్ని రోజులుగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, ఎస్సీసెల్ ప్రెసిడెంట్ బొంబాయి(యాదయ్య), కాలనీ ప్రతినిధులు బెనర్జీ, శంబుప్రసాద్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, బండారి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన డాక్టర్ కృష్ణకుమార్

మన్సూరాబాద్: డీజీపీ గా బాధ్యతలు స్వీకరించిన జితేందర్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, సామాజిక కార్యకర్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ముద్రించిన జూట్ బ్యాగును డీజీపీ జితేందర్‌కు డాక్టర్ పెండెం కృష్ణకుమార్‌కు అందజేశారు. అదే విధంగా కళాత్మక పోటోలతో రూపొందించిన క్యాలెండర్‌ను అందజేశారు.

రహదారికి మరమ్మతులు

మరమ్మతులు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనస్థలిపురం, జూలై 12 : అది ఆరుకాలనీలను కలిపే ముఖ్యమైన రహదారి. కొన్ని రోజులుగా గుంతలమయంగా మారి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో బీఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు మాధవరం నర్సింహారావు తన అనుచరులతో కలిసి రంగంలోకి దిగారు. సొంత ఖర్చులతో సిమెంటు, కంకర ఇతర సామాగ్రిని సమకూర్చారు. తన సహచరులతో కలిసి మరమ్మతులు పూర్తి చేశారు. కాగర్ కాంప్లెక్స్ కాలనీ అధ్యక్షుడు చీమర్ల కృష్ణారెడ్డి, ప్రజ్ఞాపూర్ కాలనీ ప్రవీణ్‌రెడ్డి, అంజన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నర్రా ప్రశాంత్‌రెడ్డి, మేకల్ శ్రీకాంత్, రాజు, ప్రణీత్ పాల్గొన్నారు.

వైఎమ్‌సీఏ ఫిజికల్ డైరెక్టర్‌గా జార్జ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎజినె జార్జ్ నియమితులయ్యారు. శుక్రవారం సమావేశమైన వైఎంసీఏ బోర్డు డైరెక్టర్లు జార్జ్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకున్నారు. బాస్కెట్ బాల్ క్రీడలో జార్జ్‌కు సుదీర్ఘ అనుభవముంది. సికింద్రాబాద్ వైఎంసీఏ ఆధ్వర్యంలో పలు క్రీడల్లో ప్లేయర్లకు శిక్షణ అందించడంలో జార్జ్ కీలకంగా వ్యవహరించారు.

బోనాల ఉత్సవాలకు నిధులు విడుదల

కార్పొరేటర్ భాగ్యలక్ష్మికి చెక్కు అందజేస్తున్న ఎండోమెంట్ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ

మలక్‌పేట, జూలై 12: మూసారాంబాగ్ డివిజన్‌లోని ఆలయాల్లో బోనాల ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన నిధులను ఎండోమెంట్ శాఖ విడుదల చేసింది. శుక్రవారం బొగ్గులకుంటలోని ఎండోమెంట్ కార్యాలయంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డికి ఎండోమెంట్ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ ఉత్సవాలకు సంబంధించిన నిధుల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మూసారాంబాగ్ డివిజన్‌లోని అన్ని అమ్మవార్ల ఆలయాల సుందరీకరణ ఉత్సవాల నిర్వహణకు నిధులు ఆలయ కమిటీలకు అందజేయటం జరుగుతుందని తెలిపారు. డివిజన్‌లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఆలయాలు వాటి పరిసరాల్లో చెత్తా, చెదారం, డెబ్రిస్ లేకుండా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయని, బోనాలు, ఘటాలు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు జరిగే దారుల్లో రోడ్లపై గుంతల పూడ్చివేత, చెట్ల కొమ్మల నరికివేత, విద్యుత్ తీగల సర్దుబాటు వంటి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, ఆలయకమిటీ సభ్యులు రవి, మురళీ, యాదగిరి, హరి, వినయ్, ఉమేశ్ పాల్గొన్నారు.